# ప్రజా సమస్యల పరిష్కారంలో ముందు ఉంటా

## ఎమ్మెల్యే వివేకానంద





కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుంటానని, స్థానికంగా ఎలాంటి సమస్య ఎదురైనా తన దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు సాయి శక్తుల కృషి చేస్తానని కుత్బుల్లాపూర్ నియోజక వర్గం శాసనసభ్యులు కేపీ వివేకానంద పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే కే.పి. వివేకానంద్ ప్రత్యేక దృష్టి వహిస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యేని కలిసేందుకు వివిధ బస్తీలు, కాలనీల సంక్షేమ సంఘాల సభ్యులు, నాయకులకు తన నివాసం వద్ద అందుబాటులో ఉంటూ స్వయంగా వారి సమస్యలను తెలుసుకుంటూ వెను వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటున్నారు. మంగళవారం ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రా తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో వేల కోట్ల రూపాయల నిధులతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో అభివృద్ధి చేసామని అన్నారు. మునుముందు ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# సమస్యలు లేని కూకట్‌పల్లి నియోజకవర్గంను తీర్చిదిద్దుతా

## అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, సమస్యలు లేని నియోజకవర్గంగా కూకట్ పల్లిని తీర్చిదిద్దుతానని స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు పేర్కొన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ వార్డు ఆఫీస్ లో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు , స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక కాలనీవాసులు ఇచ్చిన ఫిర్యాదులపై ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు స్పందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణా రావు మాట్లాడుతూ దీనదయాల్ నగర్ నాలా భరత్ నగర్ నాలా నిధులు మంజూరు అయ్యాయని పనులు వేగవంతము చేయాలనీ అధికారులకు సూచించారు. అలాగే డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి, శానిటేషన్ కూడా జరగడం లేదని, దీనివలన ప్రజలకు అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని దానిని ధృాఎష్టిలో ఉంచుకొని ఇకనైనా అధికారులు స్పందించి నాలా పనులను డ్రైనేజీ, రోడ్ల పనులు వీధి దీపాలు సమ్యసలు పూర్తిచేయాలని సూచించారు. అదేవిధంగా శానిటేషన్, ఫాగింగ్ పనులు పై సమ్యసలు ఎక్కువగా ఉన్నాయని అధికారుల పై తీవ్ర అసంతృాఎప్తి వ్యక్తం చేసారు. కావున ఏ రోజు స్థానికులు పలు అసోసియేషన్ వారు ఇచ్చిన పిర్యాదు పై స్పందించి పనులు వేగవంతము చేయాలనీ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమం లో బిక్షపతి, రాములన్న, జిహెచ్యంసి.అధికారులు, అసోసియేషన్స్ సభ్యులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 'వసుంధర విజ్ఞాన వికాస మండలి' 31 వార్షికోత్సవం

## చైతన్యస్ఫూర్తి 'మధుకర్‌వైద్యుల'

చైతన్యస్ఫూర్తి మధుకర్ వైద్యుల అని వక్తలు ప్రశంసించారు. సామాజిక సాంస్కృతిక వేదిక-'వసుంధర విజ్ఞాన వికాస మండలి' 31వ వార్షికోత్సవ వేడుకలు రవీంద్రభారతిలో స్ఫూర్తిని నింపేలా సాగాయి ఈ సందర్భంగా తెలంగాణ సాయుధపోరాట యోధుడు కర్కముత్తారెడ్డి స్మారక కవితాపురస్కారాలు బడి బాలలకు, సీనియర్ కవులు కవయిత్రులకు ప్రదానం చేసారు.ఈ సంస్థసభ్యుడు చంద్రమోహన్ పేరున పెట్టిన స్మారక విద్యాపురస్కారాలను ఉపాధ్యాయులకు ప్రదానం చేసారు. వివిధ రంగాల్లో ప్రతిభావంతులకు స్ఫూర్తి పురస్కారాలను ప్రదానం చేసారు. సంస్థ వ్యవస్థాపకులు మధుకర్ వైద్యుల , అదనపు కలెక్టర్ డా.ఏనుగు నర్సింహారెడ్డి (కవి), దక్కన్ ల్యాండ్‌సంపాదకులు వేదకుమార్, కవి కోట్ల వెంకటేశ్వర్‌రెడ్డి,తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాళేశ్వరం శంకరం,సమాజసేవకుడు కేకే కుమార్‌లు అతిథులుగా పాల్గొని మధుకర్ వైద్యుల



చేస్తున్న సమాజసేవలను కీర్తించారు. నాలుగు దశాబ్దాల వయస్సులో మూడు దశాబ్దాలకు పైగా సమాజిక సేవారంగాల్లో కృషిచేసిన మధుకర్‌ను అభినందించారు. చదువు వెంకటరెడ్డి, శంకర్ కట్కూరి, గుడికందుల భూమయ్య, వి.సుమలత, కర్క శ్రీధర్‌రెడ్డిలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# శిల్పారామాన్ని సందర్శించిన విదేశీ మీడియా ప్రతినిధులు



మాదాపూర్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువస్తున్న పర్యాటక, పారిశ్రామికి, విద్యా కేంద్రాలను సందర్శించేందుకు విచ్చేసిన విదేశీ మీడియా ప్రతినిధులు బుధవారం మాదాపూర్ లోని శిల్పారామాన్ని సందర్శించారు. ఈస్ట్ ఆసియా, యూరేషియా, మిడిల్ ఈస్ట్ ప్రాంతంలోని జూర్జియా, ఆర్మేనియా, ఇరాన్, బెలారస్, తుర్క్మెనిస్తాన్, కిర్గిజ్ రిపబ్లిక్, తజకిస్తాన్, ఉజ్బెకిస్తాన్, మంగోలియా, కజకిస్తాన్ దేశాలకు చెందిన ప్రముఖ మీడియాలకు చెందిన 21 మంది ప్రతినిధులు శిల్పారామాన్ని సందర్శించారు. శిత్సారామంలోని పల్లె వాతావరణం, చేనేత హస్తకళా రూపాలకి మంత్ర ముగ్ధులయ్యారు. అనంతరం కళాకారులు రితిక, తనిష్కలు ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలను తిలకించి, కళాకారులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన విదేశీ డిప్లొమసి డివిజన్ అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రం,జిల్లాల్లో డ్రగ్స్ మాదకద్రవ్యాలు నిర్మూలించాలి




కాప్రా, మేజర్ న్యూస్.. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో డ్రగ్స్ వద్దు . జీవితమే ముద్దు. అనే నినాదంతో బుధవారం ఈసీఐఎల్ అంబేద్కర్ చౌరస్తా దగ్గర ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కార్తీక్,రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ.. డ్రగ్స్ తీసుకున్న కుటుంబాల్లో యువత పూర్తిగా చెడిపోయారని అన్నారు. డ్రగ్స్ తెలంగాణ రాష్ట్రంలో విచ్చలివిడిగా యువతలు వాడడం వల్ల డ్రగ్స్ మత్తులో ఎవరిపై దాడి చేస్తున్నారో తెలియక కుటుంబాలపై దాడులు చేసి ఆత్మహత్యలు, అమ్మాయిల పైన దాడులు విపరీతంగా పెరిగిపోయినాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. యాంటీ డ్రగ్స్ ప్రోగ్రామ్స్ ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించి డ్రగ్స్ వద్దు జీవితమే ముద్దు అనే అవగాహన సదస్సులు నిర్వహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు అరుణ్ జిల్లా సహాయ కార్యదర్శి అవినాష్ జిల్లా కమిటీ సభ్యులు శ్యామ్ రావు, రఘు ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి, అజయ్, మిట్టు,సుబ్బు, నిఖిల్, నితీష్, శివ, చందు, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి నూతన కమిషనర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఆమ్రపాలి కాట, ఐఏఎస్



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): జిహెచ్ఎంసి నూతన కమిషనర్ గా బుధవారం ఐఏఎస్ అధికారిని శ్రీమతి ఆమ్రపాలి కాట బాధ్యతలు స్వీకరి ంచారు. రాష్ట్రంలో ఐఏఎస్‌ల బదిలీల నేపథ్యంలో జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ ను బదిలీ చేస్తూ, ఆయన స్థానంలో శ్రీమతి ఆమ్రపాలి కాట కు జిహెచ్ఎంసి కమిషనర్, ఎఫ్ ఎ సి గా ప్రభుత్వం నియమించింది. ఆ మేరకు రోనాల్డ్ రోస్, నుండి ఆమె బాధ్యతలను స్వీకరించారు. అనంతరం బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ ఆమ్రపాల్ ని జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు మర్యాదపూ ర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలను అందించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్, శేరిలింగంల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి లు కమిషనర్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

# రాంనగర్‌లో నీటి లీకేజీ పనులను పరిశీలించిన కార్పొరేటర్ విజయ శాంతి



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్,134, ఆల్వాల్ డివిజన్ లో నీటి లీకేజీ సమస్యను పరిష్కరించేందుకు చేపట్టిన పనులను, మంగళవారం రాత్ర కార్పొరేటర్ చింతల విజయ్ శాంతి శ్రీనివాస్ రెడ్డి పరిశీలించారు. ఎన్నోరోజులుగా నీరు లికవుతూ రోడ్డు ఓయికి ఒరవహించడం వలన స్థానికులు చాలా ఇబ్బందులను ఎదురుకున్నారని, సమస్యను చొరవ చూపి పరిష్కారం చేసేందుకు పనులను ప్రారంభించినందుకు కార్పొరేటర్ కు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో ట్రాఫిక్ అధికారి, సిబ్బంది, నాయకులు మల్లేష్ గౌడ్, కన్నా గౌడ్, జలమండలి, సిబ్బంది పాల్గొన్నారు.